603) బౌళి / రేవతి

ప॥ పుట్టుగులు నొక్కటే పుణ్యపాపములే వేరు । యెట్టుసేసినా జేసీ నేమి సేయగవచ్చును ॥

చ॥ పగలే రేయి యీాబడి గొన్ని జీవులకు । వొగి నారేయి పగలౌ నొకరికిని ।
తగుదైవ మొకడే తమమతములే వేరు । పగటుల విష్ణుమాయ భ్రమయించీ నిదివో ॥

చ॥ నిలువెల్లా జేదే వెరి గొన్నివృక్షములు । కలదెల్ల దీపే కమ్మర గొన్ని ।
తలపును నొకటే తత్వములే వేరువేరు । చెలరేగి విష్ణుమాయ చిక్కువెట్టి నిదివో ॥

చ॥ ఇహమే పరము యెరిగితే గొందరికి । మహి బరమే ఇహము మరొకరికి ।
వహితో శ్రీవేంకటేశు వలెనని కొలిచితే । సహజపువిష్ణుమాయ జారిపోవు నపుడే ॥